పత్రికాప్రకటన కాకినాడ, 13.10.2017

నవంబరు, డిశంబరు నెలల్లో జిల్లాను తాకుతున్న తుఫానులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ముందస్తు సంసిద్ధతతో సమాయత్తం కావాలని జాయింట్ కలెక్టర్ ఎ.మల్లికార్జున అధికారులను కోరారు.

శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కోర్టు హాలులో ప్రకృతి విపత్తుల నియంత్రణకు ఏర్పాటైన జిల్లా స్థాయి కమిటీ సమావేశం జాయింట్ కలెక్టర్ ఎ.మల్లికార్జున అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రతి ఏటా నవంబరు, డిశంబరు నెలల్లో తుఫానులు, భారీ వర్షాలను ఎదుర్కొంటోందని, తగు అప్రమత్తత, ముందస్తు జాగ్రత్త చర్యలతో వీటి వల్ల ప్రజలకు ప్రాణ, ఆస్తి నష్టం కలుగకుండా నియంత్రించాలని జిల్లా అధికారులను కోరారు. రానున్న ఐదు రోజుల్లో జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచన జారీ చేసిన నేపధ్యంలో విపత్తుల నియంత్రణ అధికారులు అందరూ వారివారి ప్రధాన కార్యస్థానాలలో ఉండి రక్షణ, సహాయ చర్యలను పర్యవేక్షించాలని, విపత్తు సూచన నేపధ్యంలో అధికారులు, సిబ్బంది ఎవరూ సెలవుపై వెళ్లరాదని తెలిపారు. అన్ని మండలాల్లో సమావేశాలు నిర్వహించి మండల, గ్రామస్థాయి అధికారులను సహాయ చర్యలకు సమాయత్తం చేయాలని ఆర్‌డిఓలను, ప్రత్యేక అధికారులను ఆదేశించారు. తుఫాను, భారీ వర్ష హెచ్చరిక వెలువడిన వెంటనే సదరు సమాచారాన్ని ప్రభావిత ప్రాంతాల ప్రజలందరికీ వివిధ మాధ్యమాలు, ఎస్ఎంఎస్ సందేశాల ద్వారా తెలియజేసి అప్రమత్తం చేయాలన్నారు. భారీ వర్షాల వల్ల ముంపుకు లోనైయ్యే లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అవసరమైతే ఇందుకు పోలీస్ సహకారాన్ని తీసుకోవాలన్నారు. తీర ప్రాంతంలోని అన్ని తుఫాను షెల్టర్‌లు, గుర్తించిన పునరావాస కేంద్రాలను తనిఖీ చేసి కనీస సౌకర్యాలు ఉండేట్లు చూడాలన్నారు. ఈ కేంద్రాలలో ఆహారం, కిరోసిన్ వంటి నిత్యావసర వస్తువుల అందించేందుకు తగినన్ని నిల్వలు అందుబాటులో ఉంచాలని పౌరసరఫరా అధికారులను ఆదేశించారు. అలాగే విద్యుత్ సరఫరా అంతరాయాల వల్ల త్రాగునీటికి ఇబ్బంది కలుగకుకండా అన్ని టాంకులను పూర్తి స్థాయిలో నింపి ఉంచాలని, అలాగే జనరేటర్లను అందుబాటులో ఉంచాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. తుఫాను సమయంలో మత్సకారులు ఎవ్వరూ సముద్ర వేటకు వెళ్లకుండా నివారించి, వేటలో ఉన్న వారు సురక్షితంగా తీరం చేరేలా చర్యలు చేపట్టాలని మత్స్యశాఖ అధికారులకు సూచించారు. చెట్లు కూలడం వల్ల రహదారులకు ఏర్పడే అవరోధాల తొలగింపుకు పవర్ రంపాలు, కట్టర్లు, జెసిబిలు సిద్దంగా ఉంచాలని ఆర్ అండ్‌బి అధికారులను కోరారు. తెగిన చెరువులు, రోడ్లు, వరద కట్టలను వెంటనే పూడ్చేందుకు అవసరమైన సామగ్రిని ఫ్లడ్ స్టోర్‌లలో పూర్తి స్థాయి నిల్వలు ఉంచాలన్నారు. భద్రాచలం వద్ద గోదావరి వరద స్థాయిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ముంపు నివారణకు, వరద కట్టల రక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. వరద, ముంపులకు గురైన ప్రాంతాల్లో పారిశుధ్య కార్యక్రమాలను పంచాయితీ, మున్సిపల్ అధికారులు, వ్యాదులు ప్రభలకుండా వైద్య ఆరోగ్య అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. తుఫానులు, వరదల వల్ల పశు సంపదకు నష్టం వాటిల్ల కుండా పశుసంవర్థక శాఖ, రైతుల పంటల నష్టాలను నివారించడంలో వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు గైకొవాలన్నారుత. తుఫానులు తాకే ముందు, తాకిన సమయంలోనూ, దాటి వెళ్లిన తరువాత చేపట్ట వలసిన చర్యలతో రూపొందించిన స్టాండర్డ్ ఆపరేషన్ మాన్యువల్ ప్రకారం అన్ని శాఖలు విపత్తు నివారణ చర్యలు చేపట్టాలన్నారు.

ఈ సమావేశంలో డిఆర్ఓ యం.జితేంద్ర, ఆర్ అండ్ బి ఎస్ఈ సి.ఎస్.ఎన్.మూర్తి, డిపిఓ టివిఎస్‌జి కుమార్, డిఎస్ఓ కృష్ణారావు, డిఈఓ అబ్రహాం, మత్స్యశాఖ డిడి కోటేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అలాగే ఈ సమావేశంలో ఆర్‌డిఓలు, తహశిల్దారులు, ఇరిగేషన్ అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

(సమాచార శాఖచే జారీ)